## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

బాన్సువాడ, మార్చి 10: పట్టణంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలోఆదివారం మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర వట్టి పోశిరాం, గౌరవ అధ్యక్షుడిగా అయ్యాల ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా పాండురంగం, కోశాధికారి గా హన్మాండ్లు, ఉపాధ్యక్షులుగా దొన్కంటి వినోద్ కుమార్, మిర్జాపూర్ సాయన్న, మోచి మోహన్ ఎన్నికయ్యారు. మహనీయుల జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## మైసమ్మ ఆలయంలో పూజలు

నస్రుల్లాబాద్, మార్చి 10: మండలంలోని మైలారం గ్రామ శివారులో ఉన్న మైసమ్మ ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆదివారం తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో వన భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో జాతర వెలసింది.

## సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ వనిత

కామారెడ్డి, మార్చి 10: జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ వనితా రాంమోహన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్యేను అవమానిస్తే సహించేదిలేదు'

దోమకొండ, మార్చి 10: కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని అవమానిస్తే సహించేదిలేదని బీజేపీ దోమకొండ మండల అధ్యక్షుడు చింతల రాజేశ్ అన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేయకుండా నిజామాబాద్కు పారిపోయిన షబ్బీర్ అలీకి ఇక్కడ ప్రొటోకాల్ అవసరమా అని ప్రశ్నించారు. ఆదివారం ఆయన మండలంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా జిల్లా ప్రభుత్వ దవాఖానలో అభివృద్ధి పనుల శిలాఫలకంపై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేరు ఎందుకు పెట్టారని మండిపడ్డారు. దోమకొండ ప్రభుత్వ దవాఖానను వంద పడకల దవాఖానగా మార్చాలని షబ్బీర్ అలీకి గుర్తుకు రావడంలేదా అన్నారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిని తక్కువ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అనుపటి నరేందర్, పట్టణ అధ్యక్షుడు మద్దూరి భూపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతరలు.. కుస్తీ పోటీలు

నస్రుల్లాబాద్, మార్చి 10: మండలంలోని సంగెం గ్రామంలో సంగమేశ్వర ఆలయం, మిర్జాపూర్ రామాలయం, దుర్కి సోమలింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుంచి మల్లయోధులు పాల్గొన్నారు. కొబ్బరి కాయ కుస్తీ మొదలుకుని రూ.2000 వరకు పోటీలు కొనసాగాయి.ఆలయ పరిసరాల్లో జాతర ఏర్పాటు చేశారు.

**బిచ్కుందలో..**

బిచ్కుంద, మార్చి 10: మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కుస్తీ పోటీలకు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి మల్లయోధులు తరలివచ్చారు. కొబ్బరికాయ నుంచి మొదలుకొని రూ.ఐదువేల నగదు బహుమతి వరకు పోటీలను నిర్వహించారు. విజేతలకు బసవలింగప్ప సంస్థాన్ మఠా ధిపతి సోమాయప్ప స్వామీజీ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జాతర కొనసాగింది.

**అడ్విలింగాల్లో ..**

ఎల్లారెడ్డి, మార్చి 10: ఎల్లారెడ్డి మండలంలోని అడ్విలింగాల్ గ్రామంలో ఆదివారం కుస్తీపోటీలను నిర్వహించారు. మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ మైదానంలో కుస్తీ పోటీలను చేపట్టారు. పోటీల్లో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట, నిజాంసాగర్ మండలాలతోపాటు మహారాష్ట్ర నుంచి వచ్చిన మల్లయోధులు పాల్గొన్నారు. చివరి కుస్తీ పోటీ విజేతకు రూ.రెండు వేల నగదును గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు.

సంగెం గ్రామంలో కుస్తీపోటీలో తలపడుతున్న మల్లయోధులు

బిచ్కుందలో జాతర

బిచ్కుందలో కుస్తీ పోటీలు

ఎల్లారెడ్డి మండలం అడ్విలింగాల్లో ..

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పిట్లం, మార్చి 10: రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్సై నీరేశ్ అన్నారు. పిట్లంలోని జాతీయ రహదారిపై ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు అన్ని ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఏఎస్సై లింబాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్సై

## బోర్లంలో కాపర్ కాయిల్స్, ఆయిల్ చోరీ

బాన్సువాడ, మార్చి 10 : మండంలోని బోర్లం గ్రామంలో శనివారం అర్ధరాత్రి పంట పొలాల వద్ద ఉన్న మూడు ట్రాన్స్ఫార్మర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ట్రాన్స్ఫార్మర్లలోని ఆయిల్తోపాటు కాపర్ కాయిల్స్ను ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం గుర్తించిన రైతులు ట్రాన్స్కో అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పట్టణ ఎస్హెచ్వో కృష్ణ, ట్రాన్స్కో రూరల్ ఏఈ అనిల్ గ్రామ పెద్దలతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలో సీసీ పుటేజీలను పరిశీలించామని, లైన్మన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్హెచ్వో కృష్ణ తెలిపారు. నిందితులను త్వరలో పట్టుకుంటామన్నారు. వారి వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి, గ్రామ రైతులు ఉన్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, ట్రాన్స్కో అధికారులు

## చుక్కాపూర్లో భక్తుల సందడి

మాచారెడ్డి, మార్చి 10 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. జిల్లా నలుమూలలతోపాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకొన్నారు. ఒడిబియ్యం, పట్టేనామాలు, కోరెమీసాలు, కండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొత్త వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## అన్నదాన ట్రస్టుకు విరాళాలు ఇవ్వాలి

అన్నదానం కోసం విరాళాలు అందజేస్తున్న దాతలు

బాన్సువాడ, మార్చి 10 : అన్నదాన ట్రస్టు అభివృద్ధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ట్రస్టు గౌరవ అధ్యక్షుడు బెజుగం శంకర్ గురుస్వామి కోరారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఉన్న సమావేశ మందిరంలో ట్రస్టు చైర్మన్ నరసింహాచారి అధ్యక్షతన ఆదివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ట్రస్టు అభివృద్ధికి దాతలను సమీకరించాలని సూచించారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాజు, సభ్యులు సాయిరెడ్డి, ఉప్పురెడ్డి, విఠల్రెడ్డి, తాటి ప్రశాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

బీబీపేట్, మార్చి 10: ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రభాకర్ సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల సంఖ్య పెరిగిపోతున్నదని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి డెబిట్, క్రెడిట్ కార్డులను అప్డేట్ చేయాలని, బహుమతి వచ్చిందని ప్రాసెసింగ్ ఫీజ్ కోసం కొన్ని డబ్బులు పంపాలని అడుగుతారని, వారి మాటలు నమ్మవద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్తో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సైన్స్ టాలెంట్ టెస్టులో ఫాతిమా ప్రతిభ

ఫాతిమాకు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు

బాన్సువాడ, మార్చి 10 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్గాంధీ ఆడిటోరియంలో 'నేను సైతం' సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో బాన్సువాడ ఇండియన్ మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని సఫాన ఫాతిమా (ఏడో తరగతి) ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఫాతిమాకు ఆదివారం జ్ఞాపికను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హుస్సేన్, ఉపాధ్యాయులు సఫీనా కౌసర్, సానియా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు పటేల్ చెర్వు మైసమ్మ ఆలయం ముస్తాబు

ఉత్సవాలకు సిద్ధమైన పటేల్చెర్వు మైసమ్మ ఆలయం, ఇన్సెట్లో అమ్మవారి విగ్రహం

బోనాలను తీసుకువెళ్తున్న తిమ్మాపూర్ గ్రామస్తులు

ఎల్లారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్, మార్చి 10: మండలంలోని సోమార్పేట్ గ్రామ శివారులో ఉన్న పటేల్చెర్వు మైసమ్మకు మంగళవారం బోనాలను సమర్పించనున్నట్లు గ్రామ భక్త బృందం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**తిమ్మాపూర్లో బోనాలు..**

మండలంలోని తిమ్మాపూర్లో ఆదివారం బోనాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయం నుంచి బోనాలను ఊరేగింపుగా శివారు ప్రాంతంలో ఉన్న నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ ఆలయాలకు చేరుకొని బోనాలను సమర్పించారు. సోమవారం రథోత్సవం, కుస్తీ పోటీలు ఉంటాయన్నారు.

## బద్ది పోచమ్మకు బోనాల సమర్పణ

పిట్లం, మార్చి 10: మండలంలోని రాజన్న ఆలయం వద్ద ఉన్న బద్ది పోచమ్మకు పిట్లం గ్రామస్తులు బోనాలను ఆదివారం సమర్పించారు. ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. బ్యాండు మేళాల చప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించి, మొక్కులను చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బద్ది పోచమ్మకు సమర్పించేందుకు బోనాలను తీసుకువస్తున్న పిట్లం గ్రామస్తులు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిజాంసాగర్, మార్చి10: మహ్మద్నగర్ మండలంలోని గిర్నితండాలో సీసీ రోడ్డు పనులను మాజీ జడ్పీటీసీ జయప్రదీప్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు విడుదల చేసిన నిధులతో తండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. పది రోజులుగా నిజాంసాగర్, మహ్మద్నగర్ మండలాల్లోని పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్నామని, చాలా వరకు పనులు పూర్తయ్యాయని తెలిపారు. విడుతల వారీగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్రెడ్డి, నాయకులు సవాయిసింగ్, నాగభూషణం, జగ్మల్, మొయిన్, అజయ్, బలరాం, రాములు, మోతీలాల్, గంగారాం, దాన్సింగ్, జగ్గీ, సంతోష్రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

## భవనం నిర్మించాలని వినతి

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 10: తాము సమావేశాలను నిర్వహించుకోవడానికి ప్రాజెక్టు భవనం నిర్మించాలని అంగన్వాడీ టీచర్లు కోరుతున్నారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యే మదన్మోహన్రావును ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. తమ వేతన సమస్యలు, ప్రతి కేంద్రానికి నెలకు రెండు సిలిండర్లు సరఫరా చేసేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అంగన్వాడీ టీచర్లు దుర్గ, సావిత్రి, పద్మ, గుండెవ్వ, భూలక్ష్మి, శిరోమణి, మంజుల, సులోచన తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

## 'తాగునీటి కుళాయిలకు మోటర్లు పెట్టొద్దు'

నిజాంసాగర్, మార్చి10: కుళాయిలకు మోటర్లు పెడితే చర్యలు తప్పవని నిజాంసాగర్ పంచాయతీ కార్యదర్శి గంగారాం హెచ్చరించారు. నిజాంసాగర్లో ఆదివారం ఆయన పర్యటించారు. కొందరు కుళాయిలకు మోటర్లు బిగిస్తున్నారని, దీంతో నీళ్లు సక్రమంగా సరఫరా కావడం లేదని ఫిర్యాదు అందడంతో ఆయన పరిశీలించారు. పలు కాలనీల్లో స్తంభాలకు వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. గ్రామంలో ఇంటి పన్ను వసూలు చేశారు. ఆయనవెంట కారోబార్ సాయిలు, వాటర్ మన్ షాదుల్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అక్వా అక్షర పవన్ ఎంటర్ప్రైజెస్లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Age 18-45 Years, సాలరీ మార్కెటింగ్ స్కిల్స్ బట్టి 10K- 40K వరకు ఉంటుంది. Only 6 hours time © 9121825513
NTZ-324729

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ సందు వృద్ధులను, పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## అడ్లూర్ ఎల్లారెడ్డిలో భజన పోటీలు

సదాశివనగర్, మార్చి 10: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అడ్లూర్ ఎల్లారెడ్డిలో శనివారం రాత్రి భజన పోటీలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం పండుగ సందర్భంగా పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని గంగపుత్ర సంఘం ప్రతినిధులు తెలిపారు. పోటీల్లో భక్తి పాటలు ఆకట్టుకున్నాయి. జంగం వీర మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

భజన చేస్తున్న భక్తులు

## అంజనాద్రి ఆలయానికి ఆదిశేషుడి విగ్రహం బహూకరణ

ఆదిశేషుడి విగ్రహాన్ని బహూకరిస్తున్న భక్తులు

నిజాంసాగర్, మార్చి 10: మండలంలోని బ్రాహ్మణపల్లి గేటు వద్ద జాతీయ రహదారిపై ఉన్న అంజనాద్రి ఆలయానికి మండలంలోని గోర్గల్ గ్రామానికి చెందిన భజన కళాకారులతోపాటు భక్త బృందం సభ్యులు ఆదిశేషుడి విగ్రహాన్ని బహూకరించారు. ఆలయ ధర్మకర్త కిశోర్కుమార్కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంజనాద్రి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్నదని, దూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఆలయానికి తమవంతు సహాయం అందజేశామన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ ధర్మకర్త తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## 'గృహజ్యోతి' జీరో బిల్లుల పంపిణీ

నిజాంసాగర్/ పెద్దకొడప్గల్, మార్చి 10: ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా అందజేస్తున్న 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్నగర్లో కాంగ్రెస్ నాయకులు స్థానిక విద్యుత్ అధికారులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వడ్ల బ్రహ్మం, హుస్సేన్, బ్యాతయ్య, చాంద్పాషా, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్గల్ మండలంలోని కాటేపల్లిలో గృహజ్యోతి జీరో బిల్లులను స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లప్పపటేల్, సింగిల్ విండో డైరెక్టర్లు పెంటన్న, గంగాగౌడ్, షేక్ చాంద్ పాషా, హన్మాండ్లు, అశోక్, విద్యుత్ సిబ్బంది శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్గల్లో బిల్లులను అందజేస్తున్న నాయకులు

## ఇన్సూరెన్స్ను రెన్యువల్ చేసుకోవాలి



కార్డును రెన్యువల్ చేసుకుంటున్న కార్మికుడు

పెద్దకొడప్గల్, మార్చి 10: కార్మికులు తమ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గొర్రె రాములు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ కార్డులను రెన్యువల్ చేసుకున్నారు. క్రిష్ణమూర్తి, హన్మాండ్లు, మీ సేవ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.